క్లుప్తంగా

ఏకరూప దుస్తులు పంపిణీ

వైరారూరల్: మండలంలోని గరికపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం హెచ్‌డీ సత్యనారాయణ ఆధ్వర్యంలో విశిష్ట ఫౌండేషన్ బాధ్యులు రూ.20 వేలు విలువ చేసే ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం లీలా లాస్య, రామ్, వేద, స్వాతిక, లయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికకు న్యాయం చేయాలి


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఏన్కూరు: బాధిత బాలికకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు ఆందోళన చేసిన సంఘటన మండల పరిధిలోని శ్రీరాంగిరిలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరాంగిరి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి ప్రియ ఈ నెల 19న మంచినీళ్లు అనుకొని టర్పెంట్ ఆయిల్ తాగి అస్వస్థతకు గురైంది. దీంతో ఆమెను ఏన్కూరు పీహెచ్‌సీలో వైద్యం అనంతరం ఖమ్మం తరలించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంగన్‌వాడీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. లచ్చగూడెం ప్రధాన రోడ్డుపై కూర్చొని ఆందోళన చేశారు. ఈ విషయంపై సీడీపీఓ స్పందించి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని మాముసూరు గ్రామానికి చెందిన షేక్ చిన్న మహబూ సుబాని ఇటీవల మృతి చెందాడు. ఈయన పేరిట అయ్యవారిగూడెం సొసైటీలో గ్రూప్ ఇన్సూరెన్స్ చేశారు. బీమా కంపెనీ నుంచి మంజూరైన రూ.50వేల నగదును సోమవారం మృతుడి భార్య అయేషాకు మండలకేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంక్ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు, బ్యాంక్ మేనేజర్ దివ్య అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, జానీ, క్యాషిర్ మౌనిక, సీఈఓ మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానంతో ఒత్తిడి నుంచి విముక్తి

సత్తుపల్లిటౌన్: ధ్యానంతో ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందని యోగా శిక్షకుడు చింతకింద రామకృష్ణ అన్నారు. సోమవారం సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో ధ్యానం, యోగ ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయనను పాఠశాల యాజమాన్యం సత్కరించింది.పాఠశాల నిర్వాహకులు నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన వారు తమ తమ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ సురేందర్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ, ఎంపీఈఓ శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చింతకాని: మండలంలోని లచ్చగూడెంలో పేకాట తొమ్మిది మందిని సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు. గ్రామ నల్లకుంట చెరువు కట్ట వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టామని వెల్లడించారు. ఈ సందర్భంగా తొమ్మిది మందిని అరెస్ట్ చేసి రూ.24, 210 నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలతో పాటు ఆటో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

భారీగా ఇసుక నిల్వలు

మధిర: మండలంలోని రాయపట్నం అక్రమార్కులు భారీగా నిల్వలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి ఇసుక తెప్పించి అధిక ధరకు అమ్మేలా నిల్వ చేసినట్లు తెలిసింది. ఈ విషయమై అందిన సమాచారంతో సోమవారం మధిర ఆర్‌ఐ భానుప్రసాద్ పరిశీలించి మాట్లాడారు. అనుమతి లేకుండా ఇసుక నిల్వ చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సాయం చేయడంలోనే సంతోషం

సత్తుపల్లిరూరల్: సాటి మనిషికి సాయం చేయడంతో ఉండే సంతోషం.. సరదాలకు ఖర్చు పెట్టడంలో ఉండదని అనువంశీక వైద్యురాలు, సుధా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు కొనకళ్ల సుధారాణి అన్నారు. కుటుంబాలకు, సమాజానికి తమ వంతు సేవ చేసిన వృద్ధుల కళ్లలో ఆనందం చూసేలా వాళ్లకు సేవ చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడంలో ఉండే ఆనందం మరెందులోనూ ఉండదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి కొత్త సంవత్సరానికి వృద్ధులకు సాయం చేసే కార్యక్రమాలతో స్వాగతం పలుకుతున్నారు డాక్టర్ కొనకళ్ల సుధారాణి.. ఈ సారి కూడా గుడిపాడు వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు.


రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు


మార్కెట్‌లో వివిధ రకాల డైరీలు


సిద్ధమైన కేకులు


దుకాణంలో స్వీట్లు

వేడుకలకు వేళాయె..

- 2024కు వీడ్కోలు.. 2025కు స్వాగతం..
- కేకులు, స్వీట్లు, బిర్యానీలు సిద్ధం
- ఆకర్షణీయంగా డైరీలు, క్యాలెండర్లు

సత్తుపల్లిటౌన్: న్యూ ఇయర్ వేడుకలను జరుపుకునేందుకు సర్వం సిద్ధమైంది. 2024కు వీడ్కోలు పలుకుతూ డిసెంబర్ 31న రాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సత్తుపల్లి ప్రాంతంలో యువత అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వేడుకల కోసం కేకులను మార్కెట్‌లో సిద్ధం చేయటంలో బ్యాకరీల నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పలువురు యువత డీజేలు ఏర్పాట్లు చేసుకొని కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు రెడీ అయ్యారు.

– యువకులకు ఏమాత్రం తీసిపోకుండా యువతులు కూడా వేడుకల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారు. డిసెంబర్ 31న ప్రత్యేక సంబురాలు నిర్వహించేందుకు వివిధ వర్గాలు, సంఘాలు సన్నద్ధమౌతున్నాయి. మంగళవారం సాయంత్రం నుంచే న్యూ ఇయర్ జోష్‌లోకి వెళ్లేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఇల్లు, దుకాణాలు, వాణిజ్య, కార్యాలయాలను పూలు, చంకీదండలు, వివిధ రకాల తోరణాలతో అలంకరించే పనుల్లో నిమగ్నమయ్యారు.

రంగవల్లులు..

కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రతి ఇంటి ముందుకు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ రంగు వల్లులతో తీర్చిదిద్దేందుకు మహిళలు సిద్ధమయ్యారు. మార్కెట్‌లో రంగులను విరివిగా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేశారు. మహిళలు, యువత రంగులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. రంగుల దుకాణాలు మహిళలతో సందడిగా మారాయి.

స్వీట్లు, కేకులు సిద్ధం..

కొత్త సంవత్సరం జనవరి ఒకటో తేదీ, డిసెంబర్ 31వ తేదీల్లో సత్తుపల్లి పట్టణంలో సుమారు 10వేల కేకులు అమ్ముడవుతాయని అంచనా వేస్తున్నారు. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు, కాలనీలలో కేక్ కట్ చేసేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. ఇప్పటికే స్వీట్ల దుకాణాలు, బేకరీలు, కేక్‌బాక్స్ సెంటర్లలో ప్రత్యేకంగా బట్టీలు పెట్టి కేకుల తయారీలో నిమగ్నమయ్యారు. వీటి అమ్మకాల కోసం టెంట్లు ఏర్పాటు చేశారు. వీటి కొనుగోలుపై కూల్‌డ్రింక్స్ ఆఫర్లు ఇస్తున్నారు. ఇక కొత్త సంవత్సరం వేడుకల్లో యువత ఎక్కువగా బిర్యాని లాగించటానికే ఇష్టపడుతున్నారు. దీంతో పట్టణంలోని రెస్టారెంట్లతో పాటు బిర్యాని సెంటర్లలో అప్పుడే వీటి తయారీలో మునిగిపోయారు. అదే విధంగా కొన్ని రెస్టారెంట్లలో వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేకంగా ఆఫర్లు ప్రకటించాయి. మంగళవారం రాత్రి ఎక్కువ మొత్తంలో బిర్యానీలు అమ్మకాలు జరుగుతాయి కాబట్టి వీటి తయారీపై దృష్టి పెట్టారు.

డైరీలు, క్యాలెండర్లు..

న్యూ ఇయర్ వచ్చిందంటే ప్రతీ ఒక్కరు డైరీలు, క్యాలెండర్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తారు. 2025కు సంవత్సరానికి సంబంధించిన డైరీలు, క్యాలెండర్లు అందుబాటులోకి వచ్చాయి. ఆకర్షణీయమైన డైరీలు కొనుగోలు చేసి అధికారులు, స్నేహితులకు అందించేందుకు సిద్ధమయ్యారు.

పండుగలా చేస్తాం..



నూతన సంవత్సర సంబురాలను ఓ పండుగలా జరుపుకుంటాం. రంగవల్లులతో న్యూ ఇయర్‌ను స్వాగతిస్తాం. కేక్‌కట్ చేసి స్నేహితులతో ఆనందం పంచుకుంటాం. కొత్త సంవత్సరం వేడుకలను ఉత్సాహంగా జరుపుతాం.

– బండి మమతారెడ్డి, సత్తుపల్లి

అన్ని రకాల కేకులు సిద్ధం..



న్యూ ఇయర్ కోసం భారీగా కేకులు సిద్ధం చేస్తున్నాం. వెయ్యి నుంచి రూ.1,200 వరకు కేజీ కేకులు, ఆఫ్‌కేజీ కేకులు, కూల్ కేకులు అందుబాటులో ఉన్నాయి. రూ.120 నుంచి రూ.1,200 వరకు సైజును బట్టి ధరలు ఉన్నాయి.

– సురేష్, రూపా బేకరీ, సత్తుపల్లి

ప్రత్యేకంగా స్వీట్ల తయారీ..



డిసెంబర్ 31, నూతన సంవత్సరానికి సంబంధించి వెయ్యి కేజీల వరకు ప్రత్యేకంగా స్వీట్లు సిద్ధం చేస్తున్నాం. 50 రకాల స్వీట్లు తయారు చేస్తున్నాం. కేజీకి రూ.200ల నుంచి రూ.1,000 వరకు స్వీట్లు అందుబాటులో ఉంటాయి.

– శ్రీకాంత్, ప్రశాంతి స్వీట్స్, సత్తుపల్లి

మండలస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వరరావు


కొణిజర్లలో టాలెంట్ టెస్ట్ పేపర్లను విడుదల చేస్తున్న ఎంఈఓ అబ్రహం

వైరా: వైరా మండల సోషల్ ఫోరమ్ వారి ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టును మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఆంగ్ల మాధ్యమంలో షేక్ జమీనా రెబ్బవరం, మాధురీ రెబ్బవరం, వేణు జీహెచ్‌ఎస్ వైరా మొదటి మూడు స్థానాలు సాధించారు. తెలుగు మీడియంలో ఉషాకుమారి, జెడ్పీహెచ్‌ఎస్ పాలడుగు, వర్షిత, పాలడుగు, ఎస్‌కే సల్మా పాలడుగు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. గురుకుల పాఠశాలల విభాగంలో రమ్య ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ముసలిమడుగు ప్రథమ, సీహెచ్ కీర్తన టీఎస్‌ఆర్‌ఎస్ వైరా ద్వితీయ, అమూల్య సోషల్ వేల్ఫేర్ గురుకులం వైరా తృతీయస్థానం సాధించారు. వీరందరికీ షీల్డు, సర్టిఫికెట్లను ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం మండల కన్వీనర్ కృష్ణ, శిరీష, వెంకటేశ్వర్లు, సోషల్ టీచర్లు గాయత్రి, భాగ్యలక్ష్మి, వరప్రసాదరావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కొణిజర్ల: మండలంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌ను ఎంఈఓ అబ్రహం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ మీడియంలో షేక్ మాలిక్, ఆర్ నాగలోకేష్, జెడ్పీహెచ్ పెద్ద మునగాల ప్రథమ, ద్వితీయ, వల్లవి పెద్దగోపతి తృతీయ బహుమతి సాధించారు. తెలుగు మీడియంలో యశ్వంత్ పెద్దగోపతి, షేక్ షరీఫ్ పెద్దమునగాల, సీహెచ్ తరుణ్ గుబ్బగుర్తి ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అన్నీ తనికెళ్ల సెయింట్ అలోషియస్ విద్యార్థులు ఊహిత, దీప్తి, ముఫీదా బాను గెలుచుకున్నారు. విజేతలకు పెద్దగోపతి హెచ్‌ఎం కె మార్క్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరమ్ సభ్యులు, వివిధ పాఠశాలల సోషల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ సోషల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో..

పెనుబల్లి: తెలంగాణ సోషల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో వీయంబంజర్ లక్ష్యా స్కూల్ విద్యార్థిని బొర్రా క్రాంతి చరిత ప్రతిభ కనబరిచి ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు లక్ష్యా స్కూల్ ప్రిన్సిపాల్ పి.ఈశ్వర్ తెలిపారు. దీంతో ఆమెను పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్, తెలంగాణ సోషల్ ఫోరం ఖమ్మం జిల్లా ఉపాధ్యాయులు వనమా నాగేశ్వరరావు, పుష్పా పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో భరత్ స్కూల్ విద్యార్థులు..

మధిర: జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో భరత్ విద్యార్థులు సత్తా చాటినట్లు భరత విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి తెలిపారు. విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో ఖమ్మంలో ఈ నెల 29న జరిగిన టాలెంట్ టెస్ట్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులతో పాటు వారి విజయానికి కృషిచేసిన గణిత ఉపాధ్యాయులు శశికళ, రాజ్యలక్ష్మి, రమ్యను అభినందించారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి


పరీక్ష పేపర్లను విడుదల చేస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు

చింతకాని: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని మండల విద్యాశాఖాధికారి వీరపనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని మత్కేపల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సాంఘీక శాస్త్ర ప్రతిభ పరీక్షను సోమవారం నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షను ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానంలో సాయి .ధనుష్ (ప్రొద్దుటూరు ఉన్నత పాఠశాల), ద్వితీయ శ్రీనాథ్ (చిన్నమండవ), తృతీయ బ్లెస్సీ (చిన్నమండవ), తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానంలో గోపిచంద్ (చింతకాని), ద్వితీయ అనిత (చింతకాని పాఠశాల), తృతీయ రజిత (పందిళ్లపల్లి), ప్రైవేట్ పాఠశాలల్లోని ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానంలో ఎండీ సోహెయిల్ (గ్లోబల్ స్కూల్), ద్వితీయ జయశ్రీ (సెయింట్ థెరిస్సా), తృతీయ స్థానంలో వైష్ణవి (గ్లోబల్ స్కూల్) విజయం సాధించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఫోరం బాధ్యులు ఖాదర్, పుల్లారావు, రామనర్సింహారావు, అనిత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

బోనకల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంఈఓ దామాల పుల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం సాంఘీక శాస్త్రంలో మండల స్థాయి ప్రతిభ పాటవ పరీక్ష నిర్వహించారు. ఈ పోటీల్లో 13 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతి ముష్టికుంట్ల ఉన్నత పాఠశాలకు చెందిన డి.విమల, రెండో బహుమతి ముష్టికుంట్లకు చెందిన జి.మనస్విని, మూడో బహుమతి గోవిందాపురానికి చెందిన మహితకు, తెలుగు మీడియంలో మొదటి బహుమతి మోటమర్రి పాఠశాలకు చెందిన కే.వంశీ, రెండో బహుమతి చిరునోముల పాఠశాలకు చెందిన శివతేజ, మూడవ బహుమతి గోవిందాపురంకు చెందిన ఎస్ ఝాన్సీ దక్కించుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ పుల్లయ్య బహుమతులు అందజేశారు.

విద్యార్థుల ప్రతిభ..

సత్తుపల్లిరూరల్: తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన సాంఘీక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షలో సత్తుపల్లి మడలం ప్రథమ ర్యాంకులు సాధించిన చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థులు సీహెచ్ యశ్వంత్, ఎస్.లోహిత(ఫస్ట్ ర్యాంక్) సాధించారు. మండల స్థాయిలో సత్తా చాటిన వీరు జిల్లా స్థాయిలో జరుగనున్న పరీక్షకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలను పాఠశాల సాంఘీక శాస్త్ర అధ్యాపకులు కె.సాంబశివరావు, పాఠశాల ప్రిన్సిపాల్ వై.మురళీకృష్ణ, డైరెక్టర్లు ఆర్.సుజాత, ఆర్.రాకేష్, ఎం.రవికుమార్, జి.యేసుబాబు, అధ్యాపక బృందం అభినందించారు.

‘శాతవాహన’ ఆపాలని లేఖ

ఎర్రుపాలెం: ఎర్రుపాలెంలో శాతవాహన సూపర్‌ఫాస్ ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎంకు లేఖ రాశారని బీజేపీ మండల అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ – ఏపీ సరిహద్దుగా ఉన్న ఎర్రుపాలెం రైల్వేస్టేషన్‌లో శాతవాహనకు హాల్టింగ్ అవశ్యమని అందులో పేర్కొన్నారని వెల్లడించారు. ఈ విషయమై అధికారులు త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశముందని నర్సింహారావు తెలిపారు.

నాగచంద్రారావుకు డాక్టరేట్



సత్తుపల్లి: సత్తుపల్లికి చెందిన చిరునోముల లక్ష్మణ్‌రావు, సత్యవతి దంపతుల కుమారుడు నాగచంద్రారావుకు అన్నామలై యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. అన్నామలై యూనివర్సిటీ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ పరిశోధకులు డాక్టర్ కె.బాలమురుగన్ పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ సేల్స్ ప్రమోషన్ టెక్నిక్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. దీంతో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ, దోసపాటి ప్రసాద్, పోలిశెట్టి శివకుమార్, వనమా వాసు పలువురు అభినందనలు తెలిపారు.

గ్రీవెన్స్‌లో 19 దరఖాస్తులు

తల్లాడ: తల్లాడ తహసీల్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుంచి 19 దరఖాస్తులు వచ్చాయి. గత రెండు వారాల్లో అధికారుల నుంచి సరైన ప్రచారం లేకపోవటంతో స్పందన రాలేదు. ఒకటి, రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ సారి అలా కాకుండా గ్రీవెన్స్‌పై ముందుగానే ప్రచారం చేయటంతో ఈ దఫా 19 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యలపై, గ్రామాల్లో పలు సమస్యలపై వినతి పత్రాలందజేశారు. గ్రీవెన్స్‌కు మండలంలోని అధికారులందరూ హాజరయ్యారు. వచ్చిన దరఖాస్తులను వీలైనంత మేరకు పరిష్కరిస్తామని తహసీల్దార్ వనజ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండలాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ’సర్వే త్వరగా పూర్తి చేయాలి


ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమాదేవి

బోనకల్: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ రమాదేవి సూచించారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 88శాతం సర్వే పూర్తి అయిందన్నారు. మరో 2రోజుల్లో సర్వేను పూర్తి చేస్తామన్నారు. ఆమె వెంట ఎంపీఓ శాస్త్రీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మిర్చి సాగులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి


అవగాహన కల్పిస్తున్న ఏడీఏ విజయచంద్ర

ఎర్రుపాలెం: మిర్చి పంటల సాగులో రైతులు తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మధిర ఏడీఏ ఎస్.విజయచంద్ర సూచించారు. సోమవారం మండలంలోని గట్లగౌరారం గ్రామంలోని రైతులు సాగు చేసిన మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మిర్చి పంటలో రసం పీల్చు పురుగులు, పొగాకు లద్దె పురుగులున్నట్లు గమనించారు. నివారణకు ఇమిడాక్లోప్రిడ్ మందును తగిన మోతాదులో పిచికారీ చేయాలని సూచించారు. పసుపు, నీలిరంగు జిగురు అట్టలను ఎకరానికి 20 నుంచి 25 పెట్టుకున్నట్లయితే రసం పీల్చు పురుగును నివారించుకోవచ్చన్నారు. రైతులు ఎప్పటికప్పుడు పైరును గమనించుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే పురుగుల ఉధృతి బారి నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీకృష్ణ, రైతులున్నారు.

రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలి..

బోనకల్: మండల వ్యాప్తంగా రబీ సీజన్‌గా మొక్కజొన్న, వరి ఎక్కువ విస్తీర్ణంలో రైతులు సాగు చేశారని వారికి ఎరువులు ఎలాంటి కొరత రాకుండా చూసే బాధ్యత మనపై ఉందని మధిర ఏడీఏ స్వర్ణ విజయచంద్ర అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సహకార సంఘాల్లో ఎరువుల స్టాక్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు అవసరమయ్యే యూరియా కొరత లేకుండా ముందస్తుగానే ఇండెంట్ పంపించాలని సూచించారు. రైతులు కూడా ఎక్కువ మోతాదులో పంటలకు యూరియా వాడకూడదని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణాధికారులు త్రివేణి, సాయి, రజిత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి


మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

మధిర: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. సోమవారం మధిర పట్టణంలోని బోడెపుడి భవన్‌లో సీపీఎం మధిర డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులందరికీ రుణమాఫీ అంటూ సగానికిపైగా రైతుల రుణమాఫీ మరిచిపోయిందని విమర్శించారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు తీరని కలగా మిగిలిపోతున్నాయని తెలిపారు. భూమిలేని పేదలకు రూ.12వేలు ఆర్థిక సాయం, కార్మికుల కనీస వేతనం అమలు, నిరుద్యోగ బృతి వంటి హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో దొండపాటి నాగేశ్వరరావు, బండి పద్మ, శీలం నరసింహారావు, దివ్వెల వీరయ్య, మందా సైదులు, పురుషోత్తం, పయ్యావుల ప్రభావతి, పడకంటి మురళి, మద్దాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తొలితరం ఉద్యమకారుల వినతి

మధిర: తెలంగాణ తొలితరం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. సోమవారం మధిర తహసీల్‌లో వినతిపత్రం అందజేశారు. 1969 తెలంగాణ తొలితరం ఉద్యమకారులకు పెన్షన్ మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని నాటి ఉద్యమకారులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ కోరారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రమావత్ బాబురావు, సుబ్బరాజు, రాధాకృష్ణ, భాస్కర్, రాజేంద్రప్రసాద్, సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ చైర్మన్‌గా బీపీ నాయక్

బోనకల్: లయన్స్‌క్లబ్ మండల నూతన చైర్మన్‌గా బోనకల్‌కు చెందిన బీపీ నాయక్, సెక్రటరీగా బాగం రాకేష్, ట్రజరీగా మర్సకట్ల సంజీవరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ మురళీకృష్ణ మాట్లాడారు. లయన్స్‌క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు. లయన్స్‌క్లబ్ మెంబర్లు బాలయ్య, వెంకట ప్రసాద్, ప్రభాకర్, శ్యాంబాబు, శ్రీకాంత్, కోటేశ్వరావు పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తిలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్

సత్తుపల్లిరూరల్: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్ డ్రీమ్‌డేవ్ టెక్నాలజీస్ ఆధ్వర్యాన సోమవారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కళాశాలకు చెందిన బీటెక్, ఎంబీఏ విద్యార్థులు హాజరు కాగా ఇంటర్వ్యూలు, టెక్నికల్ టెస్ట్, గ్రూప్ డిస్కర్షన్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల ద్వారా పదిమందిని ఎంపిక చేశారు. వీరికి నెలకు జీతం రూ.21,500లు చొప్పున వేతనం ఉంటుందని తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి కృష్ణారెడ్డి, విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

పెనుబల్లి: ఎస్‌ఎఫ్‌ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సోమవారం వీయంబంజర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జెండాను ఆ సంఘం మాజీ నాయకుడు చలమాల నరసింహారావు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయిశేషు, పెనుబల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు బాను, స్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

చింతకాని: మండలంలోని మత్కేపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను సోమవారం మండల విద్యాశాఖాధికారి వీరపనేని శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణ, తోటకూరి శ్రీనివాసరావు, కోశాధికారి ఉదారపు నాగేశ్వరరావు, లచ్చగూడెం, నేరడ, కొదుమూరు, చిన్నమండవ పాఠశాలల హెచ్‌ఎంలు మహ్మద్ హుస్సేన్, రాయల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ..

కారేపల్లి: వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, పది పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని.. మండల విద్యాశాఖ అధికారి జయరాజు తెలిపారు. సోమవారం కారేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఆవరణలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. నాయకులు శ్రీనివాసరావు, బాలిన వెంకటరెడ్డి, మంగీలాల్, కమలాదేవి, సాల్మన్‌రాజ్, నరసింహా, సాదిక్‌పాషా పాల్గొన్నారు.

వేంసూరు: పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, పాకెట్ క్యాలెండర్లను సోమవారం ఎంఈఓ సీహెచ్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు చింతా కృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, దమ్మలపాటి రవికుమార్, చిన్న వెంకటేశ్వరరావు, లక్ష్మణచారి, మహేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగాంజనేయులు, రామారావు, రమేష్, రవికృష్ణ పాల్గొన్నారు.

ఉచిత వృత్తి శిక్షణా తరగతులు ప్రారంభం

సత్తుపల్లి: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పీవీ నరసింహారావు కాలనీలో ఉచిత వృత్తి శిక్షణా తరగతులను సోమవారం కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు జి.మధురవాణి షాలెంరాజు ప్రారంభించారు. కంప్యూటర్ కోర్సు, టైలరింగ్ కోర్సు, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు అందించబడతాయని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో కోర్సులు పూర్తి చేసి ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ సీనియర్ అధికారి కె.దేవ దాస్, నాగలక్ష్మి, భవాని, రవీందర్, కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి, సీహెచ్ సాగర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


పశువులకు చికిత్స నిర్వహిస్తున్న దృశ్యం

చింతకాని: పట్టణ ప్రాంతాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా మధుమేహం, బీపీ, కొలెస్ట్రాల్, థైరాయిడ్, అధిక బరువు వంటి జీవన శైలి వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని సీనియర్ వైద్య నిపుణుడు డాక్టర్ ఎవీ గిరిసింహారావు తెలిపారు. సోమవారం మండలంలోని వందనం గ్రామ సమీపంలో ఉన్నటువంటి రుషివనంలో రుషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరీకరణ, యాంత్రిక జీవన విధానం, ఒత్తిడి, అనువంశికత వంటి కారణాలతో దీర్ఘకాలిక వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో రుషి ఫౌండేషన్ బాధ్యులు వరలక్ష్మీ, హరికిషన్‌రావు, భారతీదేవి, వాలంటీర్లు ముజీబ్, మినాజ్ బుచ్చిబాబు, శ్రవణ్, వెంకటేష్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బత్తులపల్లిలో పశువులకు..

కల్లూరురూరల్: పాడి పశువుల పెంపకం పట్ల రైతులు శ్రద్ధ వహించాలని చెన్నూరు వెటర్నరీ డాక్టర్ మమత కోరారు. మండల పరిధిలోని బత్తులపల్లిలో సోమవారం పశు సంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో గోపాలమిత్ర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 38 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించి, 56 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో వీఎల్‌ఓ శ్రీనివాసరావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు నాగిరెడ్డి, ఖమ్మంపాటి అప్పారావు, కృష్ణప్రసాద్, విజయకుమార్, రైతులు పాల్గొన్నారు.